క్లుప్తంగా

సీజనల్ వ్యాధులపై అప్రమత్తతకు చర్యలు



మాట్లాడుతున్న చైర్మన్ మోర హన్మండ్లు

రాయికల్: సీజనల్ వ్యాధులతో అప్రమత్తతకు మున్సిపల్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అన్నారు. శనివారం మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాలు కురియడంతో పట్టణంలో పారిశుధ్య పనులు, ఫాగింగ్ చేయడం, యాంటి లార్వా స్ప్రే,జేసీబీతో నీటిని తొలగించడం వంటి పనులపై కౌన్సిల్ సభ్యులు చర్చించారు. వినాయక నవరాత్రులు ప్రారంభం కానున్న నేపథ్యంలో నిమజ్జనం కోసం క్రేన్ల ఏర్పాటు, లైటింగ్ ఏర్పాటు చేసేందుకు చర్చించారు. టీయూఎఫ్ఐడీసీ పనుల గురించి ఎమ్మెల్యే మాట్లాడామని, 16 అంశాలపై సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, కౌన్సిలర్లు తురగ శ్రీధర్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, కల్లెడ సునీత, మ్యాకల అనురాధ, మేనేజర్ వెంకట్ పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి



ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీతో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గోపిక

వెల్గటూర్ : వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన గుండాటి గోపిక అన్నారు. శనివారం కరీంనగర్‌లోని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శైలేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నిరుపేదలకు అవకాశం కల్పించాలి

జగిత్యాలటౌన్: పట్టణంలోని నూకపెల్లి డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపులో అన్ని అర్హతలు ఉండి కూడా ఇళ్లు పొందలేకపోయిన వారికి తిరిగి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం జిల్లా కలెక్టరుకు లేఖ రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇళ్ల మంజూరు పొంది డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకం రాకతో నిర్మాణాలు నిలిచిపోయిన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు కాకపోవడంతో వారు అద్దె ఇళ్లలో అవస్థలు పడుతున్నారని, అలాంటి నిరుపేదలకు అవకాశం కల్పించేలా చర్యలు తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్‌కు రాసిన లేఖలో కోరారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకోవాలి

జగిత్యాల: ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని దానిని సాధించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. శనివారం వాసవి గార్డెన్స్‌లో వైష్ణవి ఒకేషనల్ కళాశాల ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఒకేషనల్ కోర్సులు నేర్చుకుంటే టెక్నికల్ నాలెడ్జ్ మెరుగుపడుతుందని, రానున్న రోజుల్లో ఒకేషనల్ కోర్సులకే డిమాండ్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ మహేశ్ పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

మల్లాపూర్: ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీలో ప్రభుత్వ కళాశాల విద్యార్థి బొమ్మెన శాంతికుమార్ సీటు సాధించడం అభినందనీయమని ఆ కళాశాల ప్రిన్సిపాల్ బండి సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం శాంతికుమార్‌కు అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి ఆయన సన్మానించారు. ఉన్నత చదువుల కోసం ఢిల్లీ సెంట్రల్ యూనివర్సిటీ ప్రవేశపరీక్షలో ప్రతిభ కనబర్చి సీటు సాధించాడని కొనియాడారు. కాగా శాంతి కుమార్‌ను కళాశాల ఆధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అధ్యాపకులు నంచర్ల రాజేశ్, శ్రీనివాస్, రాజేందర్, నరేశ్, రజిత, రజని తదితరులు పాల్గొన్నారు.

కంట్రోల్ రూంలు ఏర్పాటు

కోరుట్ల రూరల్: జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్‌లో, మండల పరిషత్ కార్యాలయంలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసినట్టు ఎంపీడీవో రామకృష్ణా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 18004257620, మండల పరిషత్ కంట్రోల్ రూం టెలిఫోన్ నంబర్ 9000277006 అని తెలిపారు. అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూం ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

ఆ ఇంట్లో అందరూ సరస్వతీ పుత్రులే..!

- సామాన్య కుటుంబం నుంచి ఉన్నత ఉద్యోగాల వరకు..
- ముగ్గురు సోదరులు, ఇద్దరు అక్కాచెల్లెళ్లు ప్రభుత్వ ఉద్యోగులే

సండే స్పెషల్



అమ్మతో కుమారులు, కూతుళ్లు

కోరుట్ల రూరల్: ఆ కుటుంబంలో అందరూ ప్రభుత్వ ఉద్యోగులే..చిన్నప్పుడే అనారోగ్యంతో నాన్న మరణించినప్పటికీ .. పట్టుదలతో చదివి ముగ్గురు సోదరులూ, ఇద్దరు అక్కాచెల్లెళ్లు ఐదుగురూ ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల్లో స్థిర పడ్డారు. పెద్దన్న రవి కుమార్ మార్గనిర్దేశనంలో అందరం బాగా చదువుకుని ఈ స్థితికి వచ్చామని పెద్దన్నయ్య గురించి గొప్పగా చెప్పుకొచ్చారు రవి తమ్ముళ్లు, చెల్లెళ్లు..

కోరుట్ల మండలంలోని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన అడ్లగట్ట భీమరాజం-లలిత దంపతులకు ఐదుగురు సంతానం. ముగ్గురు కుమారులు, ఇద్దరు కూతుళ్లు. నాన్న భీమరాజం ముంబాయిలోని బట్టల మిల్లులో పని చేసేవాడు, అమ్మ ఇంటి వద్ద బీడీలు చుడుతుండేది. పిల్లలంతా చదువుకుంటుండేవాళ్లు ఈ క్రమంలో భీమరాజంకు ముంబాయిలోనే గుండె పోటుతో మృతి చెందాడు. అప్పుడు పెద్ద కుమారుడు రవి కుమార్ డిగ్రీ పూర్తి చేసి ఎల్‌ఎల్‌బీ చేస్తున్నాడు.అకస్మాత్తుగా తండ్రి మరణించటంతో కుటుంబ భారం, తమ్ముళ్ల, చెల్లెళ్ల చదువు భారం రవిపై పడింది. దీంతో తన ఎల్‌ఎల్‌బీని మధ్యలోనే ఆపేసి ఉపాధి కోసం దుబాయి వెళ్లాడు. అక్కడ ఓ కంపెనీలో 2007 నుంచి 2011 వరకూ పని చేసి స్వదేశం తిరిగి వచ్చాడు. మళ్లీ ఎల్‌ఎల్‌బీ చదువు కొనసాగిస్తూ ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేశాడు. 2012 లో ఇంటర్ బోర్డులో క్లర్క్ ఉద్యోగం సంపాదించాడు. ఎల్‌ఎల్‌బీ, ఎంఏ ఫిలాసఫీ పూర్తి చేశాడు. గ్రూప్-2 కు ప్రిపేరై ఉద్యోగం సాధించాడు. ప్రస్తుతం జగిత్యాల సబ్ ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ ఆడిటర్‌గా పని చేస్తున్నాడు. మొదటి చెల్లెలు రమాదేవి ఎంఏ తెలుగు, బీఎడ్ పూర్తి చేసి ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం సాధించింది. మొదటి తమ్ముడు రాజేంద్ర బాసర ట్రిపుల్ ఐటీలో బీటెక్ పూర్తి చేసి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ద్వారా ఎంపికై ఇన్‌కాం టాక్స్ డిపార్ట్‌మెంట్ హైదరాబాద్‌లో సీనియర్ ట్యాక్స్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నాడు. రవి రెండో చెల్లెలు జ్యోతి సివిల్ ఇంజనీరింగ్‌లో బీటెక్, ఎంటెక్ పూర్తి చేసి, పాలిటెక్నిక్ కళాశాలలో అధ్యాపకురాలిగా ఎంపికై ం నిజామాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో అధ్యాపకురాలిగా పని చేస్తోంది. చిన్న తమ్ముడు గణేశ్ సింగరేణిలో సర్వే ఆఫీసర్ ఉద్యోగం సాధించాడు.కుటుంబంలో తన కుమారులు, కూతుళ్లు అందరూ ఉద్యోగాలు సంపాదించి ఎవరికి వారు స్థిర పడి ఉమ్మడి కుటుంబంగానే ఉంటున్నారు. కొడుకులూ కూతుళ్లను చూసి అమ్మ లలిత మురిసి పోతుంది.

అందరూ స్థిర పడటం ఆనందంగా ఉంది



తమ్ముళ్లు, చెల్లెళ్లు ప్రయోజకులయ్యారు.కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించారు. వాళ్ల వాళ్ల ఉద్యోగాల్లో స్థిర పడటం ఆనందంగా ఉంది.అందరం సంతోషంగా ఉన్నాం.అమ్మా, నాన్న ఆశయాలు నెరవేర్చామనే సంతృప్తి ఉంది.

– అడ్లగట్ట రవి కుమార్

అన్నయ్య మార్గదర్శనంలోనే



అన్నయ్య మార్గదర్శనంలో చదువుకున్నాం. ఉద్యోగ పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలనేది అన్నయ్యను ఫాలో అయ్యాను. ఉపాధ్యాయురాలిగా స్థిర పడ్డాను. అన్నయ్య మార్గదర్శనాన్ని మరిచిపోను. పిల్లలు కూడా తమ ఆశయ సాధనకు కృషి చేయాలి.

– చెటిపెల్లి రమాదేవి

అమ్మనాన్న, అన్నయ్య కల నెరవేర్చాం



అమ్మా నాన్న మా చదువుల కోసం చాలా కష్టపడ్డా రు. నాన్న మరణానంతరం అన్నయ్య మా చదువుల కోసం కష్టపడ్డాడు. అందరం ప్రయోజకులమయ్యాం, అమ్మా, నాన్న, అన్నయ్య కల నెరవేర్చాం. ఈ తరం పిల్లలు కూడా తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చడానికి లక్ష్యాలు విధించుకోవాలి.

– అడ్లగట్ట రాజేంద్ర

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

జగిత్యాలరూరల్: ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని డీఈవో జగన్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం ధరూర్ జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల హెచ్‌ఎం మామిడాల లక్ష్మీనారాయణ పదవీ విరమణ పొందగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయులు తమ పదవీకాలంలో ఎంతో మంది విద్యార్థులను విద్యావేత్తలను చేయడంతో వారు చిరకాలం గుర్తుండిపోతారన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు గాయత్రి, భీమయ్య, గంగాధర్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు యాళ్ల అమర్‌నాథ్‌రెడ్డి, పాల్గొన్నారు.

అధ్యాపక వృత్తి గొప్పది

జగిత్యాల: అధ్యాపక వృత్తి ఎంతో గొప్పదని జిల్లా ఇంటర్ విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం చరిత్ర అధ్యాపకుడు చిట్ల గంగాధర్ పదవీ విరమణ కార్యక్రమానికి హాజరై, గంగాధర్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అలియా మక్సూద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అంకితభావం కీలకం



హెచ్‌ఎం లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న డీఈవో

కోరుట్ల: విధి నిర్వహణలో అంకితభావం కీలకమని ట్రాన్స్‌కో ఏఏవో వసంతరావు అన్నారు. శనివారం కోరుట్ల ట్రాన్స్‌కో ఆర్టిజన్ ఉద్యోగిగా పనిచేసిన సిరిసిల్ల లక్ష్మీనర్సయ్య పదవీ విరమణ సందర్భంగా ఆయన మాట్లాడారు. పదవి విరమణ ప్రతీ ఒక్క ఉద్యోగికి తప్పదని పదవిలో ఉన్న రోజుల్లో ఎలాంటి సేవలు అందించామన్న విషయమే కీలకమన్నారు. అనంతరం లక్ష్మీనర్సయ్యను శాలువా, పూల మాల మెమెంటోలతో సత్కరించారు. ముదిరాజ్ సంఘం నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో 327 యూనియన్ నాయకులు రాంజీ తిరుపతి, వేణుగోపాల్, ట్రాన్స్‌కో సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ శశికాంత్‌రెడ్డి

రాయికల్: రాయికల్ వైద్య విధాన పరిషత్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా పిల్లల వైద్య నిపుణులు శశికాంత్‌రెడ్డిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా శశికాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కోసం కృషి చేస్తానని, నిరుపేదలకు వైద్యసేవలందిస్తామని పేర్కొన్నారు.

గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా మాధవీలత

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలంపెద్దాపూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా మాధవీలత నియామకమయ్యారు. కరీంనగర్ జిల్లా నందిమేడారం గురుకుల పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న మాధవీలత పెద్దాపూర్ గురుకులానికి బదిలీపై వచ్చారు. ఈ మేరకు శనివారం బాధ్యతలు స్వీకరించారు.

సంక్షిప్త వార్తలు

ఎస్జీఎఫ్ మండలస్థాయి క్రీడలు ప్రారంభం

కథలాపూర్: కథలాపూర్ జెడ్పీ హైస్కూల్ ఆవరణలో స్కూల్ గేమ్ ఫెడరేషన్(ఎస్జీఎఫ్) మండల స్థాయి క్రీడలు శనివారం ప్రారంభమయ్యాయి. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొన్నారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈవో ఆనందరావు, ఎస్సై నవీన్‌కుమార్, ఉపాధ్యాయులు, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

పౌల్ట్రీఫాంపై చర్యలు తీసుకోవాలని వినతి

కోరుట్ల: మున్సిపల్ విలీన గ్రామం యెఖీన్‌పూర్ శివారులోని స్తంభాల చెరువు బఫర్ జోన్‌లో నిర్మించిన పౌల్ట్రీఫాంపై చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన పలువురు శనివారం ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో మ్యాదరి లక్ష్మన్, కాశిరెడ్డి వెంకటరెడ్డి, ఉరుమడ్ల వెంకటి, శంకర్ రెడ్డి, మల్లేశం, భాస్కర్, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

పోతారంలో సివిల్ రైట్స్ డే

కథలాపూర్: మండలంలోని పోతారంలో శనివారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. మండలాధికారులు ఎస్సీ కాలనీలో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుల వివక్ష చూపిస్తున్నారా అనే విషయాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో డెప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఎంఈవో ఆనందరావు, ఆర్ఐ నాగేశ్, నాయకులు పులి హరిప్రసాద్, ధర్మపురి జలంధర్ పాల్గొన్నారు.

ధర్మాజీపేటలో..

రాయికల్: మండలంలోని ధర్మాజీపేట ఎస్సీ కాలనీలో శనివారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ దాసరి పద్మయ్య మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ సమానులేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి ఆటల పోటీలు

పెగడపల్లి:మండల కేంద్రంలో మూడు రోజులుగా నిర్వహించిన మండల స్థాయి క్రీడా ఎంపిక పోటీలు శనివారం ముగిశాయి. బాల, బాలికల అండర్ -14, 17 విభాగంలో ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఆటల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలకు పంపించనున్నట్లు మండల విద్యాధికారి శ్రీనివాస్, పీడీ రమేశ్ తెలిపారు.

నేడు రెడ్డి సంఘం ఎన్నికలు

జగిత్యాలరూరల్: జగిత్యాల జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం ఉదయం 8 గంటలనుంచి నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి ఎన్నం నర్సింహరెడ్డి తెలిపారు. జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామ శివారులోని రెడ్డి సంక్షేమ సంఘం కల్యాణ మండపంలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంజరిగిందని తెలిపారు. జిల్లాలోని సభ్యత్వం కలిగి ఓటుహక్కు ఉన్న ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

అంతర్గాంలో భూ వివాదం

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం అంతర్గాంలో ఒక వర్గానికి చెందిన వారు గత కొద్దికాలంగా షెడ్డు నిర్మాణం చేసుకుని వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటున్నారు. అదే స్థలంలో ఇటీవల వారు వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చదును చేయగా భూమి పక్కనున్న వ్యక్తి అందులో ఉన్న బోర్డులను తొలగించడంతో వివాదం చెలరేగింది. దీంతో కాలనీకి చెందిన వారంతా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

జగిత్యాల: పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తిరుపతిరెడ్డి, శ్రీనివాస్ అన్నారు. బాలికల జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సెప్టెంబర్ 1న నిర్వహించే పెన్షన్ విద్రోహ దినంలో పెద్ద సంఖ్యలో పాల్గొనాలన్నారు.కార్యక్రమంలో శ్రీనివాస్, శ్రీహరి, సునీత, శ్రీలత, మాదవి, శిల్ప పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

జగిత్యాలరూరల్: సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని పిల్లల వైద్యుడు డాక్టర్ ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శనివారం జగిత్యాల రూరల్ మండలం పొలాస బీసీ వసతి గృహంలో జగిత్యాల స్టార్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని విద్యార్థులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గాజంగి భారతి నందయ్య, బీసీ హాస్టల్ వార్డెన్ మహేదర్, ఏఎన్‌ఎం స్వరూప, ఆశా వర్కర్ గోదావరి, స్టార్ హాస్పిటల్ ప్రతినిధులు శ్రీనివాస్, విజయ్, రవీందర్‌రావు, నారాయణ పాల్గొన్నారు.

మోడల్ స్కూల్‌లో సరస్వతి విగ్రహ ప్రతిష్ఠ

కోరుట్ల రూరల్: మండలంలోని కల్లూర్ గ్రామ శివారులో మోడల్ స్కూల్‌లో శనివారం సరస్వతీ మాత విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి కోరుట్ల పట్టణానికి చెందిన శృంగారపు ప్రగతి తల్లిదండ్రుల సౌజన్యంతో ఈ విగ్రహం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కల్లూర్, యూసుఫ్‌నగర్ మాజీ సర్పంచులు అంజయ్య, తుక్కారాం గౌడ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మెట్‌పల్లి: భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ నిరంజన్‌రెడ్డి శనివారం సూచించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దన్నారు. చేపలు పట్టడానికి చెరువులు, గోదావరి వద్దకు వెళ్లవద్దన్నారు. లోతట్టు ప్రాంతాల్లో వరద సమస్య ఏర్పడితే వెంటనే అధికారులకు సమాచారమందించాలన్నారు.

2 నుంచి మండలస్థాయి క్రీడాపోటీలు

మల్లాపూర్: మండలంలోని చిట్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ 2 నుంచి 4 వరకు మూడు రోజుల పాటు మండలస్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో భీమయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

సారంగాపూర్ మండలంలో..

సారంగాపూర్: బీర్‌పూర్ మండలస్థాయి పాఠశాల క్రీడలను సెప్టెంబర్ 2,3,4 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఎంఈవో వాసం భీమయ్య తెలిపారు. వివరాలకు ఫిజికల్ డైరెక్టర్ సీహెచ్. లక్ష్మణ్ 9866991606 నంబర్‌ను సంప్రదించాలని ఎంఈవో తెలిపారు.

ఎంపీడీవో సేవలు మరువలేనివి

వెల్గటూర్ : ఎంపీడీవో రవీందర్‌రెడ్డి సేవలు మరువలేనివని వెల్గటూర్ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు కొనియాడారు. శనివారం ఎండపల్లి మండలం రాజారాంపల్లి లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో ఎంపీడీవో రవీందర్‌రెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అనంతరం ఎంపీడీవో దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్‌ఎంగా రమేశ్ సేవలు మరువలేనివి

మల్లాపూర్: హెచ్‌ఎం దాసరి రమేశ్ సేవలు మరువలేనివని మండల విద్యాధికారి వాసాల భీమయ్య అన్నారు. శనివారం మల్లాపూర్ మండలంలోని గొర్రెపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన హెచ్‌ఎం దాసరి రమేశ్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుడిగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాల జిల్లా మండల బాధ్యులు, సహచర టీచర్లు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

జగిత్యాల: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్‌ఎఫ్ సహాయ కార్యదర్శి రాకేశ్ అన్నారు. విద్యారంగాన్ని అభివృద్ధిచేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి మర్చిపోయిందన్నారు.తక్షణమే రూ.8 వేల కోట్ల బకాయిలు విడుదల చేయాలన్నారు.

శ్రీలక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో భోగ శ్రావణి పూజలు

జగిత్యాలటౌన్: శ్రీలక్ష్మీనర్సింహస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారం ఆలయంలో నిర్వహించిన కల్యాణ మహోత్సవంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి భోగ శ్రావణి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, ఉపాధ్యక్షుడు గాదాసు రాజేందర్ పాల్గొన్నారు.



మల్యాల: ముత్యంపేట శివారులోని దిగువ కొండగట్టు వద్ద కరీంనగర్-జగిత్యాల జాతీయ రహదారిపై భారీ గుంత పడి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట ద్విచక్ర వాహనదారులు గమనించక గుంతలో పడి ప్రమాదాల బారిన పడుతున్నారు. నిత్యం వేలాది వాహనాలు తిరిగే రహదారిపై భారీ గుంత పడినా అధికారులకు పట్టించుకోవడం లేదు. జాతీయ రహదారి విస్తరణ నేపథ్యంలో అధికారులు రోడ్డుపై గుంతల మరమ్మతులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, తక్షణమే అధికారులు స్పందించి, గుంత పూడ్చివేసి, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఈ సమస్యపై సంప్రదించాల్సిన అధికారి లక్ష్మణ్‌రావు
జాతీయ రహదారుల శాఖ జేఈఈఈ, ఫోన్ నంబర్: 9959262728

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639, 94400 61630, 9705346643

సాదా సీదాగా మున్సిపల్ సమావేశం



సమావేశంలో వినతి పత్రం ఇస్తున్న బీజేపీ కౌన్సిలర్లు

కోరుట్ల: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య అధ్యక్షతన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజెండాలో పొందు పరిచిన 37 అంశాలకు గాను కౌన్సిల్ సభ్యులు 36 అంశాలను ఆమోదించారు. పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందునా తగిన చర్యలు తీసుకోవాలని, దోమల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచటంతో పాటు ఫాగింగ్ చేయాలని చైర్‌పర్సన్ లావణ్య కమిషనర్ బట్టు తిరుపతికి సూచించారు. కాగా బీజేపీ కౌన్సిలర్లు పెండెం గణేశ్, మాడవేణి నరేశ్‌లు ఎజెండాలోని 35, 36 అంశాలను వ్యతిరేకిస్తూ మున్సిపల్ పరిదిలోని కమర్షియల్, జోనల్ పరిధిని గుర్తించే క్రమంలో నిరుపేదల నివాస గృహాలకు నష్టం వాటిల్లకుండా చూడాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఓటర్ల పరిశీలన పకడ్బందీగా చేపట్టాలి

మల్లాపూర్: ఓటరు జాబితా పరిశీలన హేతుబద్ధకంగా నిర్వహించాలని కోరుట్ల ఆర్డీవో ఆనంద్‌కుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న రీ సర్వే డేటా ఎంట్రీని శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌ఎస్‌ఆర్-2024 ఓటర్ల జాబితా వెరిఫికేషన్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నామని, బీఎల్వోలు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో ఇంటింటా సర్వే చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ వీర్‌సింగ్, ఎంపీవో జగదీష్, ఆర్ఐలు సురేష్,సిబ్బంది పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు గ్రామపంచాయతీల్లో వార్డుల వారిగా తయారు చేస్తున్న ఓటర్ల జాబితాను శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కోరుట్ల ఆర్డీవో ఆనంద్‌కుమార్ పరిశీలించారు. ఒకొక్క పంచాయతీ కార్యదర్శి ఓటర్ల జాబితాలను ఏ విధంగా తయారు చేస్తున్నారో పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు.. ఓటర్ల జాబితా తప్పులు లేకుండా తయారు చేయాలని సూచించారు.కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఎంపీవో చంద్రశేఖర్, ఆర్ఐ రమేశ్, కార్యదర్శులు పాల్గొన్నారు.

చెక్కు పంపిణీ

ఇబ్రహీంపట్నం: మండలంలోని గోధూర్ గ్రామానికి చెందిన జెల్ల వసూదకు మంజూరైన రూ. 55వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం మెట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అందజేశారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి

మెట్‌పల్లి: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకపోవాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు సూచించారు. పట్టణంలోని 7వార్డులో శనివారం పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షులు జెట్టి లింగం, మండలాధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, వార్డు ఇంచార్జీ జాకీర్ తదితరులున్నారు.

ధర్మశాల భవన నిర్మాణానికి భూమిపూజ

మెట్‌పల్లిరూరల్: మండలంలోని బండలింగాపూర్ గండి హనుమాన్ ఆలయం వద్ద ధర్మశాల భవన నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నర్సింగరావు శనివారం భూమిపూజ చేశారు. టీటీడీ నుంచి మంజూరైన రూ.10 లక్షల నిధులతో ధర్మశాల పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ రామానుజం, నాయకులు పాల్గొన్నారు.

మల్లాపూర్: మండల కేంద్రంతో పాటు వీవీరావుపేట గ్రామాల్లో శనివారం బాధిత కుటుంబాలను పీసీసీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పరామర్శించారు.

ఎల్వోసీ మంజూరు

మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన నారాయణ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న కోరుట్ల కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగ రావు బాధితుడికి రూ.2.50 లక్షల ఎల్వోసీ మంజూరు చేయించారు.

రాష్ట్రమంతటికీ 'హైడ్రా' విస్తరించాలి

మల్లాపూర్: చెరువుల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటు చేసిన 'హైడ్రా' పరిధిని రాష్ట్రమంతటా విస్తరింపచేయాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు పందిరి నాగరాజు అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన ఆయన సీఎంవో కార్యాలయానికి పోస్టు చేశారు. . 'హైడ్రా' పరిధిని పల్లె, పట్నం అనే తేడా లేకుండా విస్తరింపజేసి కబ్జా, అక్రమ నిర్మాణాలను తొలగించి పరిరక్షించాలని లేఖలో పేర్కొన్నారు.

నేడు పద్మశాలీ కులోన్నతి సంఘం ఎన్నికలు

కోరుట్ల: కోరుట్ల పద్మశాలీ కులోన్నతి సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారులు అందె శివప్రసాద్, బోగ శశిధర్ తెలిపారు. కోరుట్లలో కీలక సామాజిక వర్గమైన పద్మశాలీ సంఘం ఎన్నికలు స్థానికంగా ఆసక్తి రేపుతున్నాయి. పద్మశాలీ సంఘం అధ్యక్ష పదవికి గుడ్ల మనోహర్, గుంటుక ప్రసాద్, ఆడెపు నరేశ్ పోటీ పడుతున్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. సంఘంలో మొత్తం ఓటర్లు 4657 మంది ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పోలింగ్ సాగుతుందని తెలిపారు. అనంతరం ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం 3 గంటల ప్రారంభమవుతుందని వారు తెలిపారు. ఎన్నికలకు సంబంధించి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ఓటర్లు, పోటీదారులు సహకరించాలని కోరారు.

పాఠశాలలకు కంప్యూటర్లు వితరణ

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీ(సీఎస్ఆర్) అనే కంపెనీ ప్రతినిధులు కంప్యూటర్లు అందజేశారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధి మహేందర్ ఉపాధ్యాయులు, నాయకులు,విద్యార్థులు పాల్గొన్నారు.